క్లుప్తంగా

పి.వి.నరసింహారావుకు భారతరత్నపై మాజీ మంత్రి హర్షం


వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి బాలరాజు

జి.మాడుగుల: మాజీ ప్రధాని పి.వి.నరసింహారావుకు భారతరత్న అవార్డు ప్రకటించటం అభినందనీయమని వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ మంత్రి మత్స్యరాస బాలరాజు తెలిపారు. ఆయన సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ భారత ఆర్థక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజం వేసిన ఘనతను పి.వి.నరసింహరావు సొంతం చేసుకున్నారన్నారు. ఆయనకు భారతరత్న బిరుదను ప్రకటించి సముచిత స్థానం కల్పించడం హర్షణీయమన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ


విద్యార్థులకు నోట్‌బుక్స్, పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

అనంతగిరి: మండలంలోని లక్ష్మీపురం, మర్దగుడ, ములియగుడ, పింపుడువలస, మువ్వంవలస గ్రామాల్లో పేద విద్యార్థులకు సమిధ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నోట్‌బుక్స్, పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి వీరభద్రరావు మాట్లాడుతూ దాతల సాయంతో గిరిజన గ్రామాల్లో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సింహాద్రి, అప్పలరాజు, దేముడమ్మ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రక్త పరీక్షలు


విద్యార్థులకు రక్త పరీక్షలు చేస్తున్న సిబ్బంది

గంగవరం: మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఓ.భావన ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు సికిల్‌సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధి లక్షణాలను బాలికలకు వివరించారు. పీహెచ్‌సీలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తారని తెలిపారు. హెచ్‌ఎం ఝాన్సీ హేన్సన్, డిప్యూటీ వార్డెన్ లక్ష్మీకాంత, ఏఎన్ఎంలు సుబ్బలక్ష్మి, పద్మప్రియ, ఆశ కార్యకర్తలు మూర్తి, రామయమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు


విద్యార్థులకు పరీక్షలు చేస్తున్న డాక్టర్ సంపత్‌బాబు

కొయ్యూరు: మండలంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సోమవారం రాజేంద్రపాలెం పీహెచ్‌సీ వైద్యుడు సంపత్‌బాబు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. వేసవిలో ఎక్కువగా నీటిని తాగాలని సూచించారు. పలు ఆరోగ్య సూచనలిచ్చారు. ప్రిన్సిపాల్ మోహన్, సీహెచ్‌వో ప్రశాంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఆయన రేవళ్లలో రెండు టీబీ కేసులను పరీక్షించి, తగు సూచనలు చేశారు.

బోర్‌వెల్ పనులు ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ భాగ్యవతి

ముంచంగిపుట్టు: మండలంలోని జర్రెల పంచాయతీ చీడిపుట్టు, మండిభ గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.20.20లక్షలతో తాగునీటి బోర్‌వెల్ నిర్మాణ పనులను సర్పంచ్ భాగ్యవతి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి ఇంటికి తాగునీటి అందించనున్నట్టు చెప్పారు. వైఎస్సార్‌సీపీ నేత సురేష్, వార్డు మెంబర్ నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.



మాతృమూర్తుల చెంతకే సేవలు

- అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వైఎస్సార్ సంపూర్ణ పోషణ్ పంపిణీ
- ఇంటికే చేరుతున్న సరకులు

మండలం: రాజవొమ్మంగి

పంచాయతీలు	: 19
గ్రామాలు	: 93
జనాభా	: 40,000 మంది
గ్రామ సచివాలయాలు	: 16
ఆర్‌బీకేలు	: 16
అంగన్‌వాడీ కేంద్రాలు	101
పెద్దవి	: 84
మినీ కేంద్రాలు	: 17
గర్భిణులు	: 190
బాలింతలు	: 250
6 నెలల నుంచి 3 సంవత్సరాల లోపు పిల్లలు	1280 మంది
3 సంవత్సరాల నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలు	1031 మంది

రాజవొమ్మంగి: ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. ప్రజల చెంతకే వైద్య సేవలందిస్తోంది. మాతృమూర్తుల ఆరోగ్యంపై మరింత శ్రద్ధ తీసుకుంది. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ్ పంపిణీ చేస్తోంది. నెలకు సరిపడా సరకులను ఇంటికే అందజేస్తోంది. దీంతో ఏ ఇంట చూసినా సంతోషం వెల్లివిరిస్తోంది. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం కోసం జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం సత్ఫలితాలు ఇస్తోంది.

ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పేదరికంతో గర్భిణులకు సరైన పోషకాహారానికి నోచుకోకపోవడంతో రక్తహీనతకు గురయ్యే సందర్భాలు ఎన్నో. మండలంలో మాతాశిశు మరణాలు ఎక్కువగా ఉండేవి. ఏ గ్రామంలో చూసినా పుట్టిన పిల్లలు అనారోగ్య సమస్యలతో సతమతమయ్యేవారు. ప్రజల ఆరోగ్యంపై అప్పటి టీడీపీ పాలకులు కనీసం పట్టించుకోలేదు. దీంతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అదంతా గతం... ఈ పరిస్థితిని రూపుమాపేందుకు ప్రజల ఆరోగ్యంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు వైఎస్సార్ పోషణ్ కార్యక్రమం ద్వారా సంపూర్ణ పౌష్టికాహారాన్ని అందిస్తోంది. ఇంటింటికీ వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు వచ్చి ఆరోగ్య వివరాలు సేకరిస్తున్నారు. మాతా శిశు మరణాల నివారణకు ఈ పథకాన్ని పటిష్టంగా అమలుచేస్తోంది.

ఆరోగ్యవంతమైన సమాజానికి బీజం

గర్భిణులకు గతంలో ఇచ్చే పప్పు, పాలు, గుడ్లకు తోడు మరో ఆరు రకాల పోషక పదార్థాలను వారి వారి ఇళ్లకే అందజేస్తుండటం నఃభూతో నఃభవిష్యత్ అన్నట్లుగా గ్రామగ్రామాన ప్రతి నెల జరుగుతోంది.


బాలింతలు,గర్భిణులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ సరకులు అందజేస్తున్న అంగన్‌వాడీ కేంద్రం సిబ్బంది

దీంతో మహిళల్లో రక్తహీనత సమస్య తగ్గి ఆరోగ్యవంతమైన శిశువులు జన్మిస్తున్నారు. తల్లులు ఆరోగ్యవంతమైన సమ సమాజానికి బీజం వేస్తున్నారు.

పౌష్టికాహార సరకులు

గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం స్త్రీశిశు సంక్షేమ శాఖ (ఐసీడీఎస్) ద్వారా సంపూర్ణ పోషణ కిట్లను అందజేస్తోంది. ఇందులో కిలో రాగి పిండి, కిలో మల్టీ గ్రెయిన్ ఆటా, 250 గ్రాముల వేరుశనగ చెక్కీలు, 250 గ్రాముల బెల్లం, 250 గ్రాముల ఎండు ఖర్జూరం, 3 కిలోల ఫోర్టిఫైయిడ్, అర లీటరు పామాయిల్, కిలో కంది పప్పు, 5 లీటర్ల పాలు, 25 కోడిగుడ్లతో కూడిన కిట్లు ప్రభుత్వం అందజేస్తోంది. కేవలం తల్లులకు మాత్రమే కాకుండా ఏడు నెలల నుంచి మూడేళ్ల వయస్సు గల పిల్లలకు నెలకు రెండున్నర కిలోల బాలామృతం, రెండున్నర లీటర్ల పాలు, 25 కోడిగుడ్లను ఐసీడీఎస్ ద్వారా ప్రభుత్వం అందజేస్తోంది. మూడేళ్ల నుంచి ఆరేళ్ల లోపు వయసు ఉన్న పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లోనే వంటి చేసి వడ్డిస్తున్నారు.

మెనూ ఇది..

సోమవారం, గురువారాల్లో : కూరగాయలతో కూర, సాంబార్, కోడిగుడ్డు, పాలు
మంగళవారం, శుక్రవారాల్లో: పప్పు, తోటకూర, కోడిగుడ్డు, 100 ఎంఎల్ పాలు,
బుధ శనివారాల్లో : వెజిటబుల్ రైస్, పులిహోర, గోంగూర కూర, కోడి గుడ్డు, 100 ఎంఎల్ పాలు ఇస్తున్నారు.

జగనన్న సాయం మరువలేనిది



అంగన్‌వాడీ కేంద్రం నుంచి ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ సరకులను క్రమం తప్పకుండా వినియోగించుకున్నాను. నాకు మొదటి కాన్పులో 4 కిలోల 200 బరువుతో పాప పుట్టింది. ఇక్కడి నుంచి వైద్యుల సిఫార్సుతో నన్ను నర్సీపట్నంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు నన్ను అన్ని విధాల బాగా చూసుకొన్నారు. దీంతో పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చారు. మాలాంటి వారికి ప్రభుత్వం అందజేస్తున్న సేవలపై చాలా ఆనందంగా ఉంది. జగనన్న సాయం మరువలేనిది.
– ఈదల సత్యవతి, అప్పలరాజుపేట, రాజవొమ్మంగి మండలం

సంతోషంగా ఉంది



మా ఇంటికి సమీపంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం ద్వారా వైఎస్సార్ పోషణ పథకం కింద పౌష్టికాహార దినుసులు తీసుకొంటున్నాను. ప్రతి నెల అంగన్‌వాడీ ద్వారా ఇస్తున్న ఈ సరకుల ద్వారా ఎంతో లబ్ధి పొందుతున్నాను. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం పౌష్టిహారం అందించడం సంతోషంగా ఉంది.
– చిన్ని దేవి, అప్పలరాజుపేట, రాజవొమ్మంగి మండలం

జగనన్నతోనే గిరిజనుల అభ్యున్నతి సాధ్యం


జై జగనన్న అంటూ జేజేలు పలుకుతున్న మత్స్యలింగం, పార్టీ నాయకులు

పెదబయలు: గిరిజన ప్రాంతంలో స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుంచి అందని అభివృద్ధి కేవలం జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత జరిగిందని అరకు నియోజకవర్గ సమన్వయకర్త రేగం మత్స్యలింగం అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయాన్ని ఆయన సోమవారంప్రారంభించారు. అనంతరం పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగనన్న పాలనలో గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధి బాటలో నడిపించారన్నారు. శివారు గ్రామాల్లో సైతం కోట్లాది రూపాయలతో రహదారులు, వంతెనలు నిర్మించారన్నారు. గ్రామ సచివాలయ, గ్రామ వలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలందిస్తున్నారన్నారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీలకతీతంగా, పారదర్శంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందజేస్తోందన్నారు. వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులంతా పనిచేయాలని పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తల జై జై జగన్ నినాదాలు మిన్నంటాయి. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ, రాష్ట్ర అగ్రో డైరెక్టర్ వనల్బ సన్యాసి, మండల పార్టీ అధ్యక్షుడు వి.ఆనందరావు, నాయకులు రాజుబాబు, గంగాభవానీ, కొండబాబు, అప్పలరాజు, తమ్మన్న, కొండలరావు, ధనలక్ష్మి, నవీన, సింహాచలం, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


జి.మాడుగులలో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు మత్స్యకొండంనాయుడు


ఎంపీపీ ఈశ్వరి

డుంబ్రిగుడ: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులంతా సమష్టిగా పనిచేయాలని ఎంపీపీ బాక ఈశ్వరి చెప్పారు. ఆమె సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి అందరూ మద్దతు ఇచ్చేలా ప్రచారం చేయాలన్నారు.

జి.మాడుగుల: మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు నుర్మని మత్స్యకొండం నాయుడు సోమవారం సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా అందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం నవరత్నాల పథకాలు అమలుచేశారని, శివారు గ్రామాల్లో సైతం మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని చెప్పారు. ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం సాగించి పార్టీ అభివృద్ధితో పాటు ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలకు గెలిపించుకోవడంతో పాటు జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని వారు పిలుపు నిచ్చారు. మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఎస్.రామకృష్ణ, సర్పంచ్‌లు రాంబాబు, హనుమంతరావు, మాలన్న, ఎంపీటీసీ సభ్యులు సన్యాసిదొర, చిన్నారావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యు డు అంద్రయ్య, రాష్ట్ర యువజన కార్యదర్శి వెంకటరమణ, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ నాగూరుబాబు, జెసీఎస్ మండల కన్వీనర్ కళ్యాణం, నాయకులు చిట్టిబాబు, గంగరాజు,మత్స్యంనాయుడు,అచ్చిబాబు, సీతారాంనాయుడు, లక్ష్మణ్, నీలమ్మ, వేణు, రమణ, సూర్యప్రకాష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు


ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం వెంకటరమణ తదితరులు

అడ్డతీగల: నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కి అడ్డతీగల మండలం ఎల్లవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏడుగురు ఎనిమిదో తరగతి విద్యార్థులు ఎంపికైనట్టు హెచ్‌ఎం వై.వెంకటరమణ తెలిపారు. పాఠశాల నుంచి 14 మంది విద్యార్థులు అర్హత పరీక్షకు హాజరు కాగా జనపన భవాని పుష్పాంజలి, ముమ్మన సూర్య గంగాధర్, కంటిపూడి వెంకట సుబ్రహ్మణ్యేశ్వర్, ఎల్లేటి ప్రసన్న, అనకాపల్లి అపర్ణ, రేటోజి విజయమోహన్, కర్రి శ్యామ్‌కుమార్ విద్యార్థులు ఎంపికైనట్టు పేర్కొన్నారు. స్కాలర్‌షిప్‌కి ఎంపికైన విద్యార్థులకు ఏటా రూ.12,500 నగదు ప్రోత్సాహాన్ని కేంద్ర ప్రభుత్వం నాలుగేళ్ల పాటు అందజేస్తోందని చెప్పారు. స్కాలర్‌షిప్‌కి ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. అడ్డతీగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఇద్దరు, రాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఒకరు, గొంటువానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు.

రాజవొమ్మంగి: మండలంలోని పలు పాఠశాలలకు చెందిన 13 మంది విద్యార్థులు ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌లకు ఎంపికైనట్టు ఎంఈవో సూరయ్యరెడ్డి సోమవారం తెలిపారు. ఆయా విద్యార్థులు 9వ తరగతి చదువుతున్నట్టు పేర్కొన్నారు. రాజవొమ్మంగి జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన ఐదుగురు, లాగరాయి జెడ్పీ స్కూల్‌కు చెందిన ఇద్దరు, జడ్డంగి జెడ్పీ స్కూల్‌కు చెందిన ఇద్దరు, లబ్బర్తి యూపీ స్కూల్‌కు చెందిన ఇద్దరు, అమీనాబాద్ యూపీ స్కూల్‌కు చెందిన ఇద్దరు స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్టు తెలిపారు. వారిని పలువురు అభినందించారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం


డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఎంపీపీ శెట్టినీలవేణి, తదితరులు

అనంతగిరి: మండల కేంద్రంలోని వైఎస్సార్ కాలనీ వద్ద మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టనున్న డ్రైనేజీ పనులకు సోమవారం ఎంపీపీ శెట్టి నీలవేణి, సర్పంచ్ రూతుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శెట్టి నీలవేణి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రైనేజీ పనులు చురుగ్గా సాగుతున్నాయని, గ్రామాలు అభివృద్ధి బాటలు పరుగులు తీస్తున్నాయన్నారు. ఎంపీడీవో శ్రీహర్షిత్, కార్యదర్శులు శ్రీనివాస్‌రెడ్డి, రమేష్, శుభశేఖర్, నాయకులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ జాబ్‌కార్డులు


మాట్లాడుతున్న ఎంపీడీవో వీరసాయిబాబు

చింతపల్లిరూరల్: మండల పరిషత్ కార్యాలయంలో ఎన్ఆర్ఈజీఎస్ టీఏ, ఎఫ్ఏ, ఎంసీసీలతో ఎంపీడీవో వీరసాయిబాబు సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో అర్హులైన గిరిజనులందరికీ జాబ్‌కార్డులు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాల్లో కల్పిస్తున్న ఉపాధి పనులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 100 ఉపాధి పనులు కల్పిస్తున్నామన్నారు. పనుల ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఏపీవో లక్ష్మినారాయణ మూర్తి, ఈసీ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితురాలికి సాయం


అగ్ని ప్రమాద బాధితురాలు లక్ష్మికి సాయమందిస్తున్న ఎస్ఐ వెంకయ్య, ఆర్ఐ సత్యనారాయణ తదితరులు

రాజవొమ్మంగి: మండలంలోని అప్పలరాజుపేట గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన సేనాపతి లక్ష్మికి స్థానిక ఎస్ఐ ఎస్.వెంకయ్య సోమవారం సాయమందించారు. బాధిత కుటుంబాన్ని ఆయన తన సిబ్బందితో పాటు వెళ్లి పరామర్శించారు. ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం, కూరగాయలు, నిత్యావసర వస్తువులు అందజేశారు. కాగా స్థానిక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చోడి సత్యనారాయణ, వీఆర్వో భూలక్ష్మి సంఘటనా ప్రాంతానికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకొన్నారు. ప్రభుత్వం తరఫున బియ్యం తదితర సరకులు అందజేశారు. ప్రమాదంపై ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామన్నారు.

దుప్పట్ల పంపిణీ


వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఏఎంసీ, డీసీసీబీ డైరెక్టర్లు స్మిత్, డేవిడ్‌రాజ్

మారేడుమిల్లి: సమాజం పట్ల ప్రతి ఒక్కరికి సేవా గుణం కలిగి ఉండాలని, ఏఎంసీ డైరక్టర్ దూడ స్మిత్ అన్నారు. మండలంలోని చట్లవాడ గ్రామంలో సోమవారం స్థానిక డీసీసీబి డైరక్టర్ దూడ డేవిడ్ రాజుతో కలిసి పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ డైరక్టర్ స్మిత్ మాట్లాడుతూ అపదలో ఉన్నవారిని ఆదుకోవాలని, సమాజానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలన్నారు. జాన్ అనంద్, పీటర్ అనంద్, సుస్మిత్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం


సీహెచ్‌సీలో గర్భిణులకు స్కానింగ్ పరీక్షలు చేస్తున్న వైద్యాధికారులు

వై.రామవరం: స్థానిక సీహెచ్‌సీలో సూపరింటెండెంట్ డాక్టర్ రాహుల్ ఆధ్వర్యంలో సోమవారం 93 మంది గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలు చేశారు. పీఎంఎస్ఎంఏ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు స్కానింగ్, రక్తపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. ఇందులో 12 మంది హై రిస్క్ గర్భిణులను ఆస్పత్రిలో జాయిన్ చేసుకున్నారు. వారికి ప్రత్యేక వైద్యసేవ లతోపాటు, అవసరమైన మందులు అందించారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ గర్భిణులు తప్పనిసరిగా ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని, తరచూ వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. శిబిరానికి వచ్చిన గర్భిణులకు భోజన వసతి, రవాణా సౌకర్యం కల్పించారు. మండలంలోని చవిటిదిబ్బలు పీహెచ్‌సీలో వైద్యాధికారులు నరేంద్ర, దినేష్‌ల ఆధ్వర్యంలో గర్భిణులకు ప్రత్యేక వైద్యపరీక్షలు చేశారు.

పాఠశాలల్లో తనిఖీలు


లిప్ కార్యక్రమాలను పరిశీలిస్తున్న ఉపాధ్యాయుల బృందం

రాజవొమ్మంగి: మండలంలోని జడ్డంగి జెడ్పీహెచ్‌ఎస్, గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలను ఎంఈవో సూరయ్యరెడ్డి సోమవారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో అభ్యసన, అభివృద్ధి కార్యక్రమం (లిప్) కార్యక్రమం అమలు విధానం గురించి అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట హెచ్‌ఎంలు రాజ్‌దినకర్, డి.ఎర్రాశాస్త్రి, డీఆర్పీలు విజయకుమారి, భవానీ, వినయ్, కృష్ణ, దేవుడు, వెంకటరమణ, శివప్రసాద్, శాంతిపాప, ఉదయ్‌లు ఉన్నారు.

సంప్రదాయాలపై అవగాహన అవసరం


గిరిజన యువజన ఉత్సవాల్లో పాల్గొన్న విద్యార్థులతో ప్రిన్సిపాళ్లు, సిబ్బంది

అరకులోయటౌన్: పుణేలో ఈనెల 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు జరిగిన గిరిజన యువజన ఉత్సవాల్లో అరకులోయ డిగ్రీ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా సోమవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయా విద్యార్థులను ప్రిన్సిపాళ్లు కె.భరత్‌కుమార్ నాయక్, డాక్టర్ సీహెచ్.రామకృష్ణ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన ఉత్సవాల్లో పాల్గొవడం వల్ల వివిధ ప్రాంతాల సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కలుగుతుందన్నారు. స్థానిక కళాశాలల విద్యార్థులకు ఈ అవకాశాన్ని కల్పించిన విశాఖపట్నం నెహ్రూ యువజన కేంద్రం అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పుష్పరాజ్, ఎన్ఎస్ఎస్ పీవోలు నాగబాబు, విజయలక్ష్మి, అనితకుమారి, ఐక్యూ ఏసీ కో–ఆర్డినేటర్ కొండబాబు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రాజవొమ్మంగి: హైవే నిర్మాణ పనుల్లో భాగంగా రాజవొమ్మంగి, అప్పలరాజుపేట పరిసర ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఇన్‌చార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై.మల్లికార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ స్తంభాల మార్పు, జంగిల్ క్లియరెన్స్ పనుల్లో భాగంగా రాజవొమ్మంగి సెక్షన్ 11 కేవీ. ఎంహెచ్‌క్యూ ఫీడర్ పరిధిలో ఉన్నప్రాంతాల్లో ఉదయం 10 నుంచి సాయంకాలం 4 గంటల వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పాస్టర్ల ఆత్మీయ కలయిక


సమావేశంలో పాల్గొన్న పాస్టర్లు

రంపచోడవరం: రంపచోడవరం డివిజన్, చింతూరు డివిజన్ పాస్టర్ల ఆత్మీయ సమావేశం బిషప్.టి ప్రభుదాస్ ఆధ్వర్యంలో షాలోమ్ వర్షిప్ సెంటర్ రంపచోడవరం శీతంశెట్టి నగర్‌లో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ ప్రతాప్ సిన్హా కొమనాపల్లి పాల్గొన్నారు. వాక్య సందేశాన్ని అందించారు. పలువురు మాట్లాడుతూ క్రైస్తవుల అభ్యున్నతి కోసం సమష్టిగా కృషి చేయాలని కోరారు. బిషప్ మోజెస్, బిషప్ చంటిబాబు, రెవరెండ్ సంతోష్, పాస్టర్లు పాల్గొన్నారు.